RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 15 మంగళవారం సంపుటి : 29 సంచిక : 86



2లో

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యేలు అన్నా,జంకె

# రాజ్యాంగం ఉన్నంత కాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది



## - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 14): రాజ్యాంగం ఉన్నంత కాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం నియోజకవర్గం లోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్ లో వేములకోట వద్ద ఉన్న నూతనంగా స్థాపించిన పగడాల లక్ష్మిరెడ్డి హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకల సందర్భంగా మార్కాపురం మున్సిపాలిటీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీసీ కార్పొరేషన్ సౌజన్యంతో స్వయం ఉపాధి నిమిత్తం మహిళలకు మార్కాపురం పట్టణంలోని 17 వ సచివాలయంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమన్ని ప్రారంభించి అనంతరం మాట్లాడారు. మహిళల సాధికారికత పట్ల తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రతి మహిళ స్వయం ఉపాధి తో ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు.అనంతరం పొదిలి మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి తదనంతరం పొదిలి మండల కార్యాలయంలో 2024-2025

2లో

## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం



**- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్**

అగ్ని న్యూస్,ఒంగోలు (ఏప్రిల్ 14): సామాజిక న్యాయం కోసం డా .బి ఆర్ అంబేద్కర్ చేసిన పోరాటం ఆదర్శం అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఒంగోలు నగరంలోని మిరియాలపాలెం సెంటర్, కొల్లాస్ హొటల్ నందు, అంబేద్కర్ భవన్ నందు శాసనసభ్యులు బిన్ విజయ్ కుమార్, అధికారులు, దళిత, కూటమి నాయకులతో కలిసి డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా

2లో

## ప్రభుత్వ హామీల అమలుపై ప్రతి ఒక్కరు నిలదీయాలి

- రాబోయే ఎన్నికల్లో మీ అందరిని గెలిపించుకుంట
- అర్ధవీడు మండల నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేపీ



అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 14): రాష్ట్రంలో, గిద్దలూరు నియోజక వర్గంలో ప్రభుత్వ హామీల అమలుపై ప్రజలు నిలదీయాలని, దీనికి వైసీపీ కార్యకర్తలు తోడ్పాటు అందించాలని మాజీ ఎమ్మెల్యే గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.సోమవారం అర్ధవీడు పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్లో అర్ధవీడు మండల వైసీపీ అధ్యక్షులు ఏరువ రంగారెడ్డి, మండల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన అర్ధవీడు మండల నాయకుల, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా మాజీ ఎమ్మెల్యే,గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.మొదటగా రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ఆదేశాల మేరకు అర్ధవీడు మండల వైసీపీ నూతన అధ్యక్షులు ఎన్నికైన ఎరువ రంగారెడ్డి ని నాగార్జున రెడ్డి సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని నాగార్జున రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటానన్నారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు నిలదీయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వారిని నిలదీస్తే కేసులు పెడుతున్నారని,ఎన్ని కేసులు పెట్టిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టేదే లేదన్నారు.జగనన్న చేసిన అభివృద్ధిని మరోసారి ప్రజల ముందు ఉంచేందుకు ప్రతి ఒక్కరు చర్చ జరపాలన్నారు.ప్రతి గ్రామంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలనుకూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇక నుంచి రాబోయే ప్రతి ఎన్నికల్లో వైసీపీ గెలిచి తీరుతుందని, పోటీ చేసే వారి ముందుండి గెలిపించుకునే బాధ్యత

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

15 మంగళవారం , ఏప్రియల్ 2025

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యేలు అన్నా,జంకె

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్14): స్థానిక కోర్ట్ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు,మార్కాపురం మాజి శాసన సభ్యులు జంకే వెంకటరెడ్డి లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ అరుణా చెంచి రెడ్డి,వాల్మీకి డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, మున్సిపల్ కౌన్సిలర్ మంగమూరిశ్రీనివాసులు, మురారి, ఉత్తం కుమార్, సానికొమ్ము సాంబి రెడ్డి, సతీష్ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ఉన్నంత కాలం అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుంది


**మొదటి పేజి తరువాయి**

ఆర్థిక సంవత్సరమును గాను మంజూరైన కార్పొరేషన్ లోన్ లబ్ధిదారులకు సంబంధిత మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  భారత రాజ్యాంగం ఉన్నంతకాలం భారత ప్రజలు మరిచిపోరని భవిష్యత్ తరాలకు ఏమి అవసరమో ముందే అలోంచించి గుర్తించి రాజ్యాంగాన్ని రచించారని వారి దార్శనికత వచ్చే తరాలకు ఆదర్శప్రాయాన్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు,పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కార్పొరేషన్ సబ్సిడీ లోన్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీల అమలుపై  ప్రతి ఒక్కరు నిలదీయాలి

**మొదటి పేజి తరువాయి**

తనదని అన్నారు. నియోజక వర్గంలోని ఏ కార్యకర్త అధైర్య పడవద్దని, ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల వైసీపీ నాయకులు,మహిళ నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు




## సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం స్ఫూర్తి దాయకం

**మొదటి పేజి తరువాయి**

అంబేద్కర్ భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వానికి నిలువెత్తు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయనీ అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని శాసనసభ్యులు జనార్దన్ కోరారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఏప్రిల్ 14): రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణం క్లబ్ రోడ్డులోని ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర,లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి



అగ్నిన్యూస్,మార్కాపురం (ఏప్రిల్14): కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి కమలాకాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.పీ. పుల్లయ్య ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.పీ పుల్లయ్య మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయమని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగంగా వర్ధిల్లడం వెనక అంబేద్కర్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ విధంగా అంబేద్కర్ కు ఇవే మా ఘన నివాళులు అని అన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్14): నియోజకవర్గం లోని రాచర్ల గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, రాచర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, జీవన్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మక్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 14): మండలంలోని లక్ష్మక్కపల్లి స్కూల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ మాట్లాడుతూ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని మౌ అనే గ్రామంలో తల్లిదండ్రులకు చివరి, 14వ సంతానంగా జన్మించారు. ఆయన తండ్రి పేరు రాంజీ మలోజి సాక్పాల్, తల్లి పేరు బీమా భాయ్. ఆయన పూర్తి పేరు భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అంబేద్కర్ చిన్నతనంలోనే అంటరానితనాన్ని ఎదుర్కొన్నాడు అతను వేరే పిల్లలతో కలవకుండా మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూలన కూర్చోబెట్టేవారు. మిగతా కులం వాళ్లకి భిన్నంగా అస్పృశ్యులు నీళ్లు తాగాలంటే ప్యూన్ వచ్చి ఇచ్చేవాడు. అతను లేకపోతే పిల్లలు నీళ్లు తాగే అవకాశం ఉండేది కాదు. 1912లో బిఏ పూర్తి చేశాడు.ఆ తర్వాత కొలంబియా విశ్వవిద్యాలయంలో 1915 లో 1916 పీహెచ్డీ పట్టాలను పొందాడు. ఎన్నో గొప్ప గొప్ప చదువులు చదివిన అంబేద్కర్ భారత దేశంలో ప్రముఖ లాయర్ గా, ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజ్యాంగ నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు స్వతంత్రం వచ్చాక మొదటి ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. అత్యంత కీలకమైన భారత రాజ్యాంగ రచనలో ప్రముఖుడిగా ఉన్నాడు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా నియమింపబడ్డాడు. 65 ఏళ్ల వయసులో 1956 డిసెంబర్ 6వ తేదీన ఆయన మరణించారు. ఆయన భారతదేశానికి చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం 1990లో మరణాంతరం భారతరత్న పురస్కారం ఇచ్చి గౌరవించింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుడు షేక్ అబ్దుల్ షకూర్ పాల్గొన్నాడు.

## కిట్స్ కళాశాలలో ఘనంగా డా. బి.ఆర్. అంబేడ్కర్ జయంతి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 14):సామాజిక న్యాయం, సమానత్వానికి ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం క్యాంపస్‌లోని డిజిటల్ ఇంటరాక్టివ్ సెమినార్ హాల్‌లో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించగా అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వీ అనిల్ కుమార్ మాట్లాడుతూ డా. అంబేడ్కర్ చూపిన మార్గం ప్రతి యువతికి ప్రేరణగా నిలవాలి. విద్య, సమానత్వం, స్వేచ్ఛను ప్రతీ ఒక్కరూ అంది పుచ్చుకోవాలన్న ఆయన కలను నెరవేర్చే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వారు మాట్లాడుతూ డా. అంబేడ్కర్ సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం ఈ జయంతి ని జరుపుకోవడం ఒకగౌరవ కార్యం అని పేర్కొన్నారు.విద్యార్థులు పాల్గొని అంబేడ్కర్ జీవిత సందేశాలను ప్రతిపాదిస్తూ ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించారు.కార్యక్రమం చివర్లో అన్నివర్గాల వారు కలిసి ఆయన ఆశయాలపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహించిందని కళాశాల వర్గాలు తెలియజేశాయి.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టిడిపి, జనసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళి, అన్నదానం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్14): పట్టణం నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ లు ముఖ్య అతిథులుగా హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పి.వి.కృష్ణారావు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, విజయరావు నరసింహారావు, బెల్లంకొండ గోపి, బట్టగిరి మురళి, న్యాయవాది రవీంద్ర, కంబం వెంకట రమణ, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేత్కర్ ఘన నివాళులు



అగ్నిన్యూస్,తర్లుపాడు(ఏప్రిల్14): మండలంలోని తర్లుపాడు మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ జయంతి సందర్భంగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది అయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడలో నడవాలి



### - అంబేద్కర్ జయంతి వేడుకలలో ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్14):పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థినులు తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఈ దేశంలో అంటరాని తనాన్ని దూరం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని, భారత రాజ్యాంగం తుంగలో తొక్కిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం, ఎక్కడ కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లోన్లు ఇవ్వకుండా పేదలను మోసం చేసింది వైసీపీ, కూటమి ప్రభుత్వంలోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, విద్యార్థులకు న్యాయం చేకూరుస్తున్నమన్నారు. దళితులను ఉన్నత స్థానంలో కూటమి ప్రభుత్వం నిలబెడితే, దళితులను హత్యలు చేసి డోర్ డెలివరీలు చేసిన ఘనత వైసీపీ ది అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా, అగ్రవర్ణాలు, దళితులు తేడా లేకుండా సహపంక్తి భోజనం పెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు దేనన్నారు. భారత రాజ్యాంగం పట్ల ఉన్న విశ్వాసంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్14) పట్టణంలోని అగ్నిమాపక శాఖ ఆఫీస్ ఆవరణలో అగ్నిమాపక శాఖ ఎస్సై తోట హరిబాబు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తోట హరిబాబు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలి అంటే అప్రమత్తత, అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గృహిణులు,ప్రజలు నిద్రించే సమయంలో, బయటికి వెళ్లిన సమయంలో ఇంటిలో గ్యాస్, విద్యుత్ తో అప్రమత్తంగా ఉండాలని, రాత్రి నిద్రించే ముందు గ్యాస్ రెగ్యులేటర్ ను ఆపాలని, అలాగే విద్యుత్ స్విచ్ బోర్డుల ద్వారా షార్ట్ సర్క్యూట్ జరగకుండా స్విచ్ లు సైతం ఆపాలని తెలిపారు.అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే తమకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్14): వెలుగు కార్యాలయంలో వెలుగు సీసీ, వెలుగు ఉద్యోగ సిబ్బంది, ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ తహసిల్దారు జి. జైపాల్, కందుల ఇజ్రాయిల్, హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎస్సీ ఎస్టీ స్టేట్ ప్రెసిడెంట్, బి. బాలరాజులు, ప్రధానోపాధ్యాయులు ,ఎం. సజీవరాజు, మేడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కే.ప్రదీప్ కుమార్, మేడ్ మార్కాపురం డివిజన్ అధ్యక్షులు ,ఆర్. సంజీవ్, ఎం ఇ ఎఫ్ ప్రెసిడెంట్ మార్కాపురం వి .కొండయ్య, ఎం.యి.ఎఫ్. వైస్ ప్రెసిడెంట్ మొ.వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం యొక్క ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ...ప్రతి ఒక్కరూ విద్యను హక్కుగా భావించాలని, సమాజంలో అసమానతలు లేని సమాజంగా ఐక్యంగా జీవించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమము వెలుగు ఏపిఎం పిచ్చయ్య అధ్యక్షతన జరగగా, సి సి కొప్పుల నాగభూషణం వందన సమర్పణ చేశారు. కే పోలయ్య, కె కిరణ్, మనోకుమారి సిసి మొదలగువారు పాల్గొన్నారు.

## ఈనెల 16 న కనిగిరి లో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

- ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుండడం పట్ల వైశ్య సంఘాల హర్షం
- ఇది తెలుగు వారందరి కార్యక్రమం : వక్కలగడ్డ




అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 14) : తెలుగు వారందరి ఒక రాష్ట్రం ఉండాలని ఉద్యమించి అసువులు బాసిన స్వర్గీయ పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు ఈనెల 16 న కనిగిరి లో నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున తెలిపారు. సోమవారం ఆయన యక్కలి కాశీ విశ్వనాథం, తాళ్ళపల్లి సత్యనారాయణ తదితరులతో కలిసి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 58 రోజుల పాటు రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరహార దీక్ష చేసి, అసువులు బాసిన పుణ్యమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన 125 వ జయంతి వేడుకలు ప్రభుత్వం నిర్వహించనుండడం గొప్ప విషయం అని, ఇందుకు కారణం అయిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి రుణపడి ఉంటామని అన్నారు. వక్కలగడ్డ మాట్లాడుతూ సంవత్సరం అంతా పొట్టిశ్రీరాములు జయంతి కార్యక్రమం నిర్వహించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు అని అన్నారు.తెలుగు మాట్లాడే ప్రతి వ్యక్తి గుర్తుంచుకునే వ్యక్తి పొట్టి శ్రీరాములు అని,58 రోజులు దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేశారని,125 వ జయంతి వేడుకలు ప్రతినెల ఒక జిల్లా లో కార్యక్రమం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం ఏప్రిల్ 16 న కనిగిరి లోని కందుకూరు రోడ్డు లో గల ఎంబిఆర్ కళ్యాణ మంటపం లో కార్యక్రమం నిర్వహిస్తారు అని తెలిపారు. ప్రభుత్వం, పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 2 వేల మంది కార్యక్రమం లో పాల్గొంటారు అని అన్నారు.రాష్ట్రంలో ఉన్న వైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమరావతి లో 58 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు,5 ఎకరాల్లో స్మృతి వనం ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారని వక్కలగడ్డ మల్లికార్జున తెలిపారు. తాళ్ళపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మార్కాపురం నుంచి ఉదయం 8 గంటలకు 3 వందల మంది కనిగిరి బయలు దేరి వెళ్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాల నుండి వేల సంఖ్యలో కనిగిరి కి తరలి రావాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో వక్కలగడ్డ మల్లికార్జున ,యక్కలి కాశీ విశ్వనాథం, తాళ్ళపల్లి సత్యనారాయణ,బొంతల సుధీర్, సముద్రాల రమేష్,తడికమళ్ళ భాస్కర్,పెరుమాళ్ళ హర్ష, బొంతల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పుర్రె తో క్షుద్ర పూజలు.. భయాందోళన లో ప్రజలు



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఏప్రిల్ 14): మండలంలోని కొండపేట సమీపంలో సోమవారం క్షుద్ర పూజలు కలకలం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు నిమ్మకాయలు, ముగ్గు, పసుపు కుంకుమతో పాటు మనిషి పుర్రెను పెట్టి క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్షుద్ర పూజలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంబేద్కర్ ఆశయాలతోనే విలువలతో కూడిన సమాజ నిర్మాణం



- సి ఐ పి సుబ్బారావు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్14): అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మార్కాపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి .సుబ్బారావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సమాజంలోని ప్రజలకు తెలియజేస్తూ , రాజ్యాంగంలో పొందుపరిచి నటువంటి హక్కులు నేడు సమాజానికి ఏవిధంగా ఉపయోగ పడుతున్నాయో వివరిస్తూ సమాజం పట్ల ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించడం ద్వారా విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించవచ్చని ప్రజలకు తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పేదవారికి అల్పాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు ఎం. సైదు బాబు, డాక్టర్. ఎం. రాజ మోహన్ రావు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్14): నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు కనబరచిన విద్యార్థిని విద్యార్థులను,వారి తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను బహుకరించి, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి



నివాళులు అర్పించిన... ఈఓఆర్డి కే జి ఎస్ రాజు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్14):మండల పరిషత్ కార్యాలయం నందు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి ఈఓఆర్డి కే జి ఎస్ రాజు, కార్యాలయ సిబ్బంది ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం అని అన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని, అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమములో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఈ. గోవిందా రెడ్డి, తెలుగు లెక్చరర్ డా కె .భాను నాయక్ , హెల్త్ శాఖ ఆశ వర్కర్స్ మేరీ, రాణి, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.



## ఘనంగాశ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి రథోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 14): రాచర్ల మండలం లోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం అత్యంత వైభవంగా స్వామి వారి రథోత్సవం జరిగింది. ఈ మహత్కార్యం లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి రథోత్సవం భక్తుల కోలాటం, అగ్గిసేవ, గోవింద నామ స్మరణలతో నెమలి గుండం మార్మోగింది. వేలాది మంది భక్తులు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం మన ప్రాంతానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్నదని, ఇక్కడ నిర్వహించే బ్రహ్మోత్సవాలు, రథోత్సవం ప్రతి సంవత్సరమూ భక్తిశ్రద్ధలతో జరుగుతుండటం ఆనందదాయకమని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కావలసిన అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించిన ఈ ఓ మల్లవరపు నాగయ్య, సహకరించిన ఆలయ కమిటీని, గ్రామస్థులను అభినందించారు. అనంతరం భక్తులతో కలిసి స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఏ ఏం సి చైర్మన్ బైలడుగు బాలయ్య, జనసేన నియోజకవర్గ ఇంచార్జి బెల్లం కొండ సాయిబాబా, యోగానంద్, జీవనేశ్వరరెడ్డి, అంబవరపు శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోపాల్ రెడ్డి, కడియం శేషగిరి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పొదిలిలో పట్టపగలే భారీ చోరీ.





- 30 సవర్ల బంగారం,రెండు కేజీల వెండి అపహరణ
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితులు

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 14):పొదిలి విశ్వనాథపురం కోర్టు బజార్ వీధిలో సోమవారం ఉదయం ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది.దాదాపు 25 లక్షల విలువైన 30 సవర్ల బంగారం, రెండు కేజీల వెండిని దుండగులు అపహరించారు. బాధితుడు బీరం నాసరెడ్డి ప్రైవేట్ గా కరెంటు పనులు చేస్తుంటాడు. అతని భార్య కూలి పనులకు వెళ్తుంది..రోజులాగే సోమవారం కూడా ఉదయం ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు.నాసర్ రెడ్డి మధ్యాహ్నం 12:30 కు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు తాళాలు పగలగొట్టి ఇంట్లో బీరువా తాళాలు కూడా పగలగొట్టి ఉంది. దీంతో ఒక్కసారిగా ఆందోళన చెందిన నాసర్ రెడ్డి బీరువాలో వస్తువులు చూడగా ఏమి కనిపించలేదు. దీంతో దొంగతనం జరిగిందని గుర్తించారు. బీరువాలో దాదాపు 30 సవర్ల బంగారం,రెండు కేజీల వెండి ని మాత్రమే దొంగలు అపహరించారు.మిగతా వస్తువులు ఏమి కదిలించలేదు. ఇంట్లో దొంగతనం జరిగిందన్న విషయాన్ని వెంటనే పొదిలి పోలీస్ స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఎప్పుడు దొంగతనం జరగలేదని, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ వీధిలో ప్రాథమిక పాఠశాల ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం లు సెలవు రోజులు కావడంతో ప్రజలు,అంత రద్దీగా ఉండరని గ్రహించి ఎవరో పథకం ప్రకారమే దొంగతనం చేసి ఉంటారా, లేక బయట వ్యక్తులు వచ్చి దొంగతనానికి పాల్పడ్డారా అనేది పోలీసులు తేల్చాల్సి ఉంది. పట్టపగలే పెద్ద మొత్తంలో బంగారం, వెండి అపహరణకు గురైందని తెలియడంతో పొదిలి ఒక్కసారిగా ఉలిక్కి పడినట్లయింది. ఇటీవల తరచూ దొంగతనాలు జరుగుతున్నప్పటికీ ఇంత పెద్ద మొత్తంలో ఇటీవల ఇదే కావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలు జరక్కుండా చర్యలు చేపట్టాలని పొదిలి ప్రజలు కోరుతున్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth


## పట్టణంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్14): ఏపీ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి,ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల. నాగేశ్వరరావు, అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు శిరసనగండ్ల శ్రీనివాసరావు, పాల్గొని బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంబేద్కర్ పేరు మీదగా దేశంలో5 పంచ తీర్థాలు ఏర్పాటుచేసి 100 కోట్లతో స్మృతి వనాలు నిర్మించటం జరిగింది. అంతే కాకుండా మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేద బడుగు బలహీన వర్గాలకు రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం నేటి యువతకు మార్గదర్శమని ఆయన అన్నారు. యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండలం బిజెపి అధ్యక్షులు మాదాల. సూర్య నారాయణ , సీనియర్ నాయకులు ఏ. రామయ్య, ప్రతాపరెడ్డి, జిల్లా కార్యదర్శి గుండాల. ఈశ్వర్, నాగ చారి, అశోక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ప్రధాన కార్యదర్శి లోకయ్య, శ్రీరాములు, అరవిందు, బిజెపి మైనార్టీ నాయకులు ఎస్.కె. మస్తాన్ వలి, బిజెపి మహిళా మండల అధ్యక్షురాలు రమణ, అనంతరం త్రిపురాంతకం ఆర్టిసి డిపో వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన లక్ష్యసాధన రూపకల్పన పై సభలో మాట్లాడారు.

## ఎడ్ల పందేలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



అగ్నిన్యూస్,రాచర్ల(ఏప్రిల్14): నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు.ఈ పోటీలు రైతుల ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, వారి కృషిని గుర్తించేందుకు నిర్వహించ బడుతున్నాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ప్రథమ బహుమతి ?1,00,000,ద్వితీయ బహుమతి ?70,000,తృతీయ బహుమతి:?50,000,చతుర్థ బహుమతి: ?30,000 లు,పోటీల్లో పాల్గొన్న ప్రతి ఎడ్ల జతకు ప్రోత్సాహక బహుమతి ?5,000 అందజేశారు.ఈ పోటీలు రైతుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించడంలో, వారి శ్రమకు గౌరవాన్ని చాటడంలో, గ్రామీణ సంప్రదాయాలను ప్రోత్సహించ డంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## మొన్న శ్యామల.... నేడు లక్ష్మీ .....

- మంచి మనసు చాటుకున్న మానవత సంస్థ మహిళా సభ్యులు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్14):మార్కాపురం ఏరియా హాస్పిటల్ లో మేరీ అనే గర్భిణీ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమని తెలుసుకున్న మానవతా మార్కాపురం శాఖ సభ్యురాలు వేమా లక్ష్మి తక్షణమే స్పందించి హాస్పిటల్ కు వెళ్లి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మానవత జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి మానవతా మార్కాపురం శాఖలోని మహిళల పాత్ర చాలా కీలకమైనదని మరల రుజువైందని కొనియాడారు. మానవత సంస్థ మహిళా సభ్యులు అయిన ఏరువ శ్యామల, వేమా లక్ష్మీ లు ఇటీవల రక్త దానం చేసి గర్భిణీ స్త్రీలకు సహాయంగా అండగా నిలిచి వారి ప్రాణాన్ని కాపాడారని,లక్ష్మీకి మానవతా మార్కాపురం శాఖ తరపున కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. చదువుకునే వయసునుండే రక్తదానం చేస్తున్న ఈ మహిళ ఇల్లాలు అయ్యాక కూడా రక్తదానాన్ని చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## వాసవి విద్యానికేతన్ నందు అంబేద్కర్ కు ఘన నివాళి




అగ్నిన్యూస్,మార్కాపురం,(ఏప్రిల్11):స్థానిక వాసవి విద్యానికేతన్ నందు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రిన్సిపల్, డైరెక్టర్ కే రంగయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ముఖ్యంగా రాజ్యాంగ రచనలలో ముఖ్యపాత్ర పోషించడం,అట్టడుగు బడుగు వర్గాల కోసం చేసిన కృషి, అంటరానితనం కారణంగా వారి బాధలను కష్టాలను అర్థం చేసుకొని రాజ్యాంగ ప్రణాళిక చేశారని రంగయ్య వివరించారు. అట్టడుగు వర్గాల విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం చాలా కృషి చేశారని ఏఓ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.

# కమనీయం శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి తెప్పోత్సవ మహోత్సవం




అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్14): రాచర్ల మండల పరిధిలోని జేపీ చెరువు గ్రామ సమీపాన నల్లమల అడవిలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు నిర్వహించిన తెప్పోత్సవం కార్యక్రమం ఆధ్యాత్మిక శోభతో అద్భుతంగా సాగింది. ఈ మహోత్సవంలో వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణలు నెమలిగుండంలో మార్మోగాయి. ఈసందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన తెప్పోత్సవ కార్యక్రమాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్వయంగా తమ కుమారుడు దివ్యస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. భక్తజన సమక్షంలో శ్రీదేవి, భూదేవి సమేత రంగనాయక స్వామి ఉత్సవ విగ్రహాలను లక్ష్మమ్మ వనం వద్ద నుంచి ఊరేగింపుగా హారతులతో మంగళ వాద్యాల నడుమన స్వామి సన్నిధికి నెమలిగుండం వరకు గౌరవంగా తీసుకొచ్చారు. అనంతరం ప్రకృతి సోయగాలతో నిండిన పర్వతశ్రేణుల మధ్య సుందరంగా అలంకరించబడిన తీర్థ పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై ఇరువురు దేవేరులతో కూడి కొలువుదీరిన స్వామి వారికి తెప్పోత్సవం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తులతో కలిసి గోవింద నామస్మరణ చేస్తూ తెప్పను ప్రయాణింప చేయడం భక్తులతో మమేకమవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవాన్ని వీక్షించేందుకు దూర దూరాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ ఈ.ఓ మల్లవరపు నాగయ్య, ఆలయ కమిటీ, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవలకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందన తెలియజేశారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)